అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక
ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 317 | శనివారం 27 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-








# బీఎస్ఎన్ఎల్ దేశంలో ఓ శక్తివంతమైన సంస్థ

## నాలెడ్జి ఎకానమీ దశనుయువత అందిపుచ్చుకోవాలి

## బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబరు 27):**

బీఎస్ఎన్ఎల్ దేశంలో ఓ శక్తివంతమైన సంస్థ అని, స్వదేశీ 4జీ నెట్వర్క్‌తో దేశంలో కనెక్టివిటీ విప్లవం వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి సత్యకుమార్ యాదవ్, బీఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఒడిశాలోని ఝార్సుగూడ నుంచి ప్రధాని మోదీ ప్రారంభించిన స్వదేశీ 4జీ నెట్వర్క్ కార్యక్రమంలో సీఎం వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశంలోని 97,500 ప్రాంతాల్లో 4జీ స్వదేశీ నెట్వర్క్ ను బీఎస్ఎన్ఎల్ అందించ నుంది. ఏపీలోని 10 మారుమూల గ్రామాలు సహా దేశవ్యాప్తంగా 108 గ్రామాల్లో 4జీ సేవలను ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించారు. నడిపించే నాయకుడు లేక దేశం - మిగతా2లో



## సీఎం చంద్రబాబుతో కలిసి ఎమ్మెల్యేల గ్రూప్ ఫొటో

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 27):**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి శాసనసభ ప్రాంగణంలో శాసనసభ్యులు తీసుకున్న గ్రూప్ ఫోటో ను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణంరాజు శనివారం గౌరవ స్పీకర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, చీఫ్ విప్ ఆంజనేయులు పాల్గొన్నారు.

# హస్త కళలను కాపాడుకోవాలి

## హస్త కళాకారుల వర్క్‌షాప్ ప్రారంభోత్సవంలో సీఆర్ మీడియా అకాడెమి చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్

**(అంకుశం ప్రతినిధి, విజయవాడ, సెప్టెంబర్ 27):**

దేశ సంస్కృతి లో భాగమైన 'హస్త కళలు' కనుమరుగవ్వకుండా కాపాడుకోవాలని సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక 'బెరంపార్కు' లో శనివారం జరిగిన హస్త కళాకారుల ఒకరోజు వర్క్ షాప్ ను జ్యోతి వెలిగించి ఆయన ప్రారంభించారు. 'అపిటికో', రాష్ట్ర హస్త కళాకారుల సంస్థ లు సంయుక్తంగా నిర్వహించిన ఈ వర్క్ షాప్ లో మాట్లాడారు. భిన్న మతాలు, జాతులు, తెగలు, సంస్కృతుల మధ్య దేశంలో కోన సాగుతోన్న 'ఏకత్వాన్ని'. హస్తకళారూపాలు, నాట్య, సంగీత, సాహిత్యాలు దోహదపడతాయని ఆయన అన్నారు. ముందు తరాలనుంచి మీకందిన హస్త కళల వారసత్వాన్ని తరువాతి తరాలు అందిపుచ్చుకునేలా నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలని హస్త కళాకారులకు ఆయన సూచించారు. మన హస్త కళాకృతులు 'అమెజాన్' వంటి సంస్థల సహకారంతో దేశ, విదేశాల్లో ప్రఖ్యాతమవ్వాలని ఆయన ఆకాంక్షించారు. శిక్షణ ను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా లాభపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎం. ఆదినారాయణ, ఆంధ్ర ప్రదేశ్ హస్త కళల అభివద్ధి సంస్థ సీనియర్ కన్సల్టెంట్ పి. సుధీర్ కుమార్, సి.ఆర్. మీడియా అకాడెమి మేనేజర్ ఎం. భాస్కర నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# టెట్ ఉత్తీర్ణతపై ప్రభుత్వం రివ్యూ పిటీషన్ వేయాలి

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 27):**

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటీషన్ వేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. ఈమేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యా హక్కు చట్టం 2010 ప్రకారం పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా నియామకం కోసం అభ్యర్థులు నిర్ణయించబడిన విద్యా, అర్హతలతో పాటు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లో కూడా ఉత్తీర్ణత సాధించడం తప్పనిసరి చేసింది. 2010 నుంచి ఈ నిబంధన దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కొత్త ఉపాధ్యాయ నియామకాల విషయంలో అమలు అవుతోంది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇంకా ఐదేళ్ల సర్వీసు మాత్రమే మిగిలినవారు తప్ప మిగతా ఇన్‌సీర్వస్ ఉపాధ్యాయకులు 2027 ఆగస్టు 31లోపు తప్పనిసరిగా టెట్‌లో ఉత్తీర్ణత కావాల్సి ఉంది. లేకపోతే వారు ఉద్యోగం కల్పోయే పరిస్థితి ఉన్న కారణంగా ప్రభుత్దం వెంటనే సుప్రీంకోర్టులో రివ్యూ పిటీషన్ వేయాలని డిమాండ్ చేశారు.



# భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారుల బదిలీ

## సీనియర్లతో సహా 23 మంది ఐపీఎస్‌ల బదిలీలు

## రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో ప్రభుత్వం ఒక పెను మార్పునకు శ్రీకారం

## రాష్ట్రంలో అత్యంత కీలకమైన పోలీస్ వ్యవస్థతో సహా ముఖ్య విభాగాలకు చెందిన 23 మంది ఐపీఎస్ అధికారులను తక్షణమే బదిలీ

**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో ప్రభుత్వం ఒక పెను మార్పునకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో అత్యంత కీలకమైన పోలీస్ వ్యవస్థతో సహా ముఖ్య విభాగాలకు చెందిన 23 మంది ఐపీఎస్ అధికారులను తక్షణమే బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్పుతో రాష్ట్ర హోంశాఖ, పౌర సరఫరాల శాఖ, ఆర్టీసీ వంటి ప్రధాన శాఖల్లో కొత్త సారథులు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ బదిలీల పరంపరలో అత్యంత కీలకమైన నియామకం, మీడియా వర్గాలతోపాటు, ప్రజల దృష్టిని ఆకర్షించింది. అదే హైదరాబాద్ నగర పోలీస్ - మిగతా3లో















# ఖాకీ యూనిఫామ్ ప్రజల సేవ, రక్షణ కోసమే

- అన్ని శాఖలు సమన్వయంతో విధులు నిర్వహిస్తే సత్ఫలితాలు
- పోలీస్ శాఖ వాట్సాప్, టోల్ ఫ్రీ నెంబర్లకు ఫిర్యాదు చేస్తే తక్షణ చర్యలు
- ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్







**పోరుమామిళ్ల/కడప సెప్టెంబర్,27 (అంకుశం పత్రిక):** మహిళల రక్షణకు పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ మహిళలకు భరోసా ఇచ్చారు. శనివారం స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జిల్లా పోలీస్ శాఖ, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాల (సెల్ఫ్ హెల్ఫ్ గ్రూప్స్) సభ్యులకు 'మహిళల భద్రత-డ్రగ్స్ నిర్మూలన' పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ... ఖాకీ యూనిఫామ్ ప్రజల సేవ, రక్షణ కోసమేనని, పోలీస్ శాఖ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. మహిళల భద్రత- డ్రగ్స్ నిర్మూలనపై రాష్ట ముఖ్యమంత్రి ప్రతివారం సమీక్షిస్తున్నారని పోలీస్ శాఖ కూడా సీరియస్ గా దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. మహిళలకు సంబంధించి సమస్య చిన్నదిగా ఉన్నపుడు కాకుండా పెద్దదైన తర్వాత పోలీస్ శాఖ వద్దకు వస్తుందని, వేధింపులు, ఇతరత్రా సమస్యలు ఉంటే వెంటనే పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. కౌన్సిలింగ్ ద్వారా సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. తాను ఎల్లప్పుడూ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని ఫిర్యాదులతో కలవవచ్చని, పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు కలిసి పనిచేస్తే సత్ఫలితాలు వస్తాయని, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. సమాజ అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయిపై గట్టి చర్యలు చేపట్టడం జరిగిందని ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖ చేపట్టిన కఠిన చర్యల వల్ల గంజాయి, డ్రగ్స్ పూర్తిగా అదుపులో ఉన్నాయన్నారు. సెల్ఫ్ హెల్ఫ్ గ్రూప్ మహిళలు ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి సంబంధిత సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ శాఖ 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా వాట్సాప్ నెంబర్ 8977781972 లకు తెలియచేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అత్యవసర సాయం కోసం డయల్ 112, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, గృహ హింస 181, మహిళల వేధింపులు 1091 సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 లకు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్.పి తెలిపారు. తక్షణమే పోలీస్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా ఎస్.పి మహిళల భద్రత -డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో మరింత సమర్ధవంతంగా వేగవంతంగా సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు జి.ఎస్.టి లో సవరణల వల్ల వినియోగదారులకు ఎంతో మేలు చేకూరిందని, 99 శాతం వస్తువులు, సేవలు పన్నురహితంగా మారాయన్నారు. సెల్ఫ్ హెల్ఫ్ గ్రూప్ మహిళలు చుట్టుప్రక్కల నివసించే వారందరికీ తెలియచేసి చైతన్యం తీసుకురావాలని సూచించారు. మెప్మా పి.డి కిరణ్ కుమార్ మాట్లాడుతూ... నిరక్షరాస్యత, పేదరికం వల్ల నేరాలు జరిగే అవకాశం ఉంటుందని, మెప్మా ద్వారా పేదరిక నిర్మూలనకు చేస్తున్న కృషిని వివరించారు. పేదరిక నిర్మూలనతో ఆర్ధిక సమస్యలు తగ్గుతాయని, తద్వారా సమాజంలో నేరాలు జరిగే అవకాశాలు తగ్గుతాయన్నారు. జిల్లాలో 8 మునిసిపల్ పట్టణాలలో 14,556 స్వయం సహాయక బృందాలు ఉన్నాయని, ఒక్కో గ్రూప్ లో 10 మంది సభ్యులుగా ఉంటారని వివరించారు. నేరాల కట్టడిలో పోలీస్ శాఖకు మెప్మా తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈగల్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను జిల్లా ఎస్.పి, అదనపు ఎస్.పి(పరిపాలన) మునిసిపల్ కమిషనర్, మెప్మా పి.డి, ఐ.సి.డి.ఎస్ పి.డి, ఎలైట్ యాంటి నార్కోటిక్ గ్రూప్ ఫర్ లాఎన్ఫోర్స్మెంట్ (ఈగల్) ఆధ్వర్యంలో 'డ్రగ్స్ వద్దు బ్రో' పోస్టర్లను ఆవిష్కరించారు. టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సెల్ఫ్ హెల్ఫ్ గ్రూప్ మహిళలకు సూచించారు. కార్యక్రమంలో కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.రమాదేవి, డి.సి.పి.ఓ సుభాష్ యాదవ్, నగరంలోని సి.ఐ లు, ఎస్.ఐ లు, డొమెస్టిక్ వయోలెన్స్ అడ్వకేట్ పర్వీన్, వన్ స్టాప్ సెంటర్ అడ్వకెట్ ఉమాదేవి, ఈగల్, నార్కోటిక్స్ విభాగం సిబ్బంది, కడప నగరంలోని సెల్ఫ్ హెల్ఫ్ గ్రూప్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారుల బదిలీ

-మొదటిపేజీ తరువాయి

కమిషనర్ (సీపీ) పోస్టు. రాష్ట్ర రాజధాని, టెక్నాలజీ హబ్ అయిన హైదరాబాద్‌లో శాంతిభద్రతలను పర్యవేక్షించే అత్యున్నత బాధ్యతను సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలు, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ నిర్వహణ, ముఖ్యంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర స్థాయి ప్రముఖుల భద్రతను పర్యవేక్షించే ఈ కీలక స్థానంలో సజ్జనార్ నియామకం రాష్ట్ర పోలీసు యంత్రాంగానికి కొత్త శక్తిని ఇవ్వనుంది.

**హోంశాఖకు సీవీ ఆనంద్**

రాష్ట్ర హోంశాఖ పరిపాలనా వ్యవహారాల్లో పటిష్టతను తీసుకురావడానికి ప్రభుత్వం అత్యంత కీలకమైన మరో నిర్ణయం తీసుకుంది. హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. పోలీస్ బలగాల నిర్వహణ, ఆస్తులు, మౌలిక సదుపాయాలు, రక్షణ సంబంధిత విధాన నిర్ణయాలు హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఉంటాయి. సీవీ ఆనంద్ నియామకం ద్వారా, రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు చెందిన సీనియర్ అధికారి, పరిపాలనా విభాగాన్ని పర్యవేక్షించడం వలన, లా అండ్ ఆర్డర్ విభాగాలు, పరిపాలన మధ్య సమన్వయం మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ఈ నియామకం ద్వారా పాలనలో వేగం, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

**ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్**

ఏదైనా రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణకు, ప్రభుత్వాన్ని రక్షించడానికి మూల స్తంభంలా పనిచేసే విభాగం



ఇంటెలిజెన్స్ . కీలకమైన సమాచారాన్ని సేకరించడం, ఉగ్రవాద బెదిరింపులను, అంతర్గత భద్రతా సమస్యలను ముందుగానే పసిగట్టడం ఈ విభాగం బాధ్యత. ప్రభుత్వం ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్‌ను నియమించడం ద్వారా, రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణకు సంబంధించిన ముందస్తు వ్యూహాలను పటిష్టం చేయడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఒక కీలక సమయంలో, అత్యంత నమ్మకస్తుడైన, అనుభవజ్ఞుడైన అధికారికి ఈ బాధ్యతలు అప్పగించడం వ్యూహాత్మక చర్యగా చెప్పవచ్చు. ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో, అవినీతి నిరోధక శాఖలో (ఏసీబీ) కూడా సమర్థులైన అధికారులను నియమించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్‌ను ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు, అవకతవకలను గుర్తించడంలో ఈ విభాగం కీలక పాత్ర పోషిస్తుంది. శిఖా గోయల్ నియామకం ద్వారా విజిలెన్స్ విభాగానికి కొత్త దిశానిర్దేశం లభించనుంది. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) విషయానికి వస్తే, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఒక సీనియర్ అధికారి అదనపు బాధ్యతలు స్వీకరించడం వలన, ఏసీబీ విచారణల్లో సమగ్రత, పారదర్శకత పెరుగుతాయని అంచనా. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

1. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఆర్టీసీ ఆర్థిక స్థిరత్వం, ప్రజలకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం నాగిరెడ్డి ముందున్న ముఖ్య లక్ష్యాలుగా ఉన్నాయి. ఇప్పటి వరకు ఈ విభాగంలో సజ్జనార్ తన మార్క్ చూపించారు. దాన్ని కొనసాగిస్తా లేదంటే ప్రత్యేక స్టైల్‌ను అనుసరిస్తారా అనే ఆసక్తి ఉంది.
2. పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్రను నియమించారు. ఆహార భద్రత, రేషన్ పంపిణీ వంటి అత్యంత సున్నితమైన, ప్రజలతో ప్రత్యక్ష సంబంధం ఉన్న ఈ శాఖ బాధ్యతలను స్టీఫెన్ రవీంద్రకు అప్పగించడం ద్వారా, పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

మొత్తం 23 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వులు, కేవలం అధికారుల మార్పులు మాత్రమే కాదు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ, ముఖ్య పాలనా విభాగాలకు సమర్థత, అనుభవం కలిగిన అధికారులను నియమించడం ద్వారా, పాలనా యంత్రాంగాన్ని మరింత దృఢంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పం ఇందులో కనిపిస్తోంది.

# రసవత్తరంగా జూబ్లీహిల్స్ బై పోల్స్

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు గతంలో ఎన్నడూ లేని విధంగా తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో నోటిఫికేషన్ విడుదల కాబోతోంది. ఇప్పటికే ప్రధాన పార్టీలలో ఎమ్మెల్యే సీటు కోసం పోటీ పీక్స్ కు చేరుకుంది. తాజాగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ధిగా సిట్టింగ్ ఎమ్మెల్యే, దివంగత నేత మాగంటి గోపీనాథ్ భార్య సునీతకు టిక్కెక్ ఖారారు చేసింది బిఆర్ఎస్. ఇక మిగిలింది కాంగ్రెస్ , బిజెపి వంతు. ఇప్పటికే బిసి అజెండాతో ముందుకెళ్తున్నట్లు ప్రకటించిన అధికార కాంగ్రెస్ పార్టీ, బిసి అభ్యర్ధినే జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే బరిలో దింపేందుకు సిద్దమైంది. ముందస్థు వ్యూహంలో భాగంగా మైనర్టీలను బుజ్జగించే మాస్టర్ ప్లాన్‌తో అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చింది. అంతకు ముందు వరకూ తనకే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టిక్కెట్ అంటూ పబ్లిక్‌గా ప్రకటనలు చేసే అజారుద్దీన్‌ను అలా కట్టడి చేయగలిగింది కాంగ్రెస్ అధిష్టానం. ఇప్పుడు మిగిలింది బిసి అభ్యర్ధిని ప్రకటించడం మాత్రమే. అయితే ఇక్కడే కాంగ్రెస్ కు అస్సలు కష్టాలు మొదలయ్యాయి. జూబ్లీహిల్స్ సీటు కోసం కాంగ్రెస్‌లో ఇప్పటికే స్థానిక నేత నవీన్ యాదవ్ పోటీపడుతుంటే, తాజాగా తెరపైకి మాజీ ఎంపీ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ నేను సైతం అంటూ పోటీలోకి దూసుకొచ్చారు. వీరిద్దరికీ తోడు గౌడ సామాజికవర్గం నుంచి మురళీ గౌడ్ పోటీపడుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజవర్గంలో మొత్తం ఓటర్లు 3,92,669 మంది ఉండగా వారిలో యాదవులు, మున్నూరు కాపు, పద్మశాలి, గౌడ ఇలా మొత్తంగా 11 బిసి ఉపకులాల ఓట్లన్నీ కలిపి 1,41,726 మంది ఓటర్లున్నారు. ఈ మొత్తం ఉపకులాల్లో అధికంగా మున్నూరు కాపుల ఓట్లు 20,803 మంది ఉండగా, ఎమ్మెల్యే సీటు కోసం ప్రధాన పోటీలో ఉన్న అభ్యర్థులు మాత్రం యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం ఇక్కడ ప్రధాన ట్విస్ట్ గా చెప్పవచ్చు. మున్నూరు కాపుల నుంచి దానం నాగేందర్ పేరు మొదట్లో వినిపించినప్పటికీ, పార్టీ ఫిరాయింపు చిక్కుల్లో ఉన్న దానం జూబ్లీహిల్స్ వైపు చూసే అవకాశాలు దాదాపు లేనట్టే. ఈ నియోజవర్గంలో బిసి ఓటర్లలో యాదవ సమాజిక వర్గం ఓట్లు 15వేలకుపైగా ఉంటాయి. కానీ ఇతర కులాలో జనాకార్షక నేతలు లేకపోవడంతో బిసిలో ఈసారి సీటు యాదవ సామాజిక వర్గాన్ని వరించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పొలిటికల్ టాక్ నడుస్తోంది. కమ్మ, రెడ్డి, ఆంధ్రా కాపు, వెలమ ఇలా వివిధ ఓసీ ఉప కులాలతో కలిపి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓసీ ఓటర్లు మొత్తం 67,480 మంది ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ సైతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన నేత, ఈయన మూడుసార్లు ఇదే నియోజకవర్గం నుంచి గెలుపొందారు. అంతకు ముందు ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన విష్ణువర్ధన్ రెడ్డి సైతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన వాడే కావడంతో వరుసగా నాలుగు సార్లు ఈ నియోజవర్గం నుంచి ఓసీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తాజాగా అధికార కాంగ్రెస్ పార్టీ బిసి అభ్యర్ధిని పోటీలోకి దించడంతో బిసి వర్సెస్ ఓసీ కులాల మధ్య గట్టి పోటీ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బిసిల తరువాత ఇక్కడ ముస్లిం మైనార్టీ ఓట్లు 96,546మందితో రెండో స్థానంలో ఉన్నప్పటికీ ఈసారి బరిలో ఓసీ అభ్యర్థి పేరు తెరపైకి రాకపోవడంతో మైనార్టీ ఓటర్లే అభ్యర్థుల గెలుపోటములు డిసైడ్ చేసే ఫ్యాక్టర్ గా చెప్పవచ్చు. బిజెపి సైతం తామేం తక్కువ కాదంటూ జూబ్లీహిల్స్ సీటు సొంతం చేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. అభ్యర్థి ఎవరు అనేది ఓ క్లారిటీ రానప్పటికీ బిజెపి మాత్రం మా లెక్కలు మాకున్నాయంటూ దూసుకుపోతోంది. ఇలా సింపథీ వర్కవుట్ అవుతుందనే ఆశతో బిఆర్ఎస్ ఉంటే,

## బీఎస్ఎన్ఎల్ దేశంలో ఓ శక్తివంతమైన సంస్థ

-మొదటిపేజీ తరువాయి

ఇన్నాళ్లూ అవస్థలు పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. దేశానికి సరైన నేతగా ప్రధాని మోదీ సరైన స్థానంలో ఉన్నారని అన్నారు. అందుకే స్వదేశీ 4జీ నెట్వర్క్ లాంటి విప్లవాత్మక మార్పులు దేశంలో చోటు చేసుకుంటున్నాయని సీఎం అన్నారు. 1995 నుంచి దేశం టెక్నాలజీ పరంగా, సమాచార సాంకేతిక అంశాల్లో ముందుకు వెళ్లాలని కలగన్నానని అది ఇప్పుడు సాకారం అవుతోందని సీఎం తెలిపారు. గతంలో టెలికామ్ రంగంలో ఇచ్చిన నివేదికతో ఇప్పుడు ఈ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ఒక బిలియన్ సబ్ స్క్రైబర్లు కలిగిన కమ్యూనికేషన్ నెట్వర్క్ తో బీఎస్ఎన్ఎల్ దేశంలోనే ఓ శక్తివంతమైన సంస్థ అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1 లక్ష 4జీ సైట్లను ఏర్పాటు చేసి 4 పెటా బైట్ల డేటాను ప్రతీ రోజూ అందించటం అభినందనీయమని సీఎం అన్నారు. మొత్తం 26,707 మారుమూల గ్రామాలను 4జీ టెక్నాలజీతో అనుసంధానించటం దేశ ప్రగతికి మరో కీలకమైన ముందడుగు అవుతుందన్నారు. 4జీ స్టాక్ తయారు చేసుకున్న అతితక్కువ దేశాల్లో భారత్ ఒకటిగా మారటం చారిత్రాత్మకమని అని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా బీఎస్ఎన్ఎల్‌కు ప్రధాని మోదీ అదనపు నిధులు కేటాయించి శక్తివంతంగా తయారుచేశారని ప్రశంసించారు. భారత్ లో తయారైన కోవిడ్ వ్యాక్సీన్ వంద దేశాల్లోని వారినీ కాపాడిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆ సమయంలోనే తీసుకువచ్చిన యూపీఐ డిజిటల్ పేమెంట్స్ విధానం ఇప్పుడు ఫ్రాన్స్, సింగపూర్ లాంటి దేశాల్లోనూ వాడుతున్నారని తెలిపారు. భారత్ తయారు చేసిన చాలా ఉత్పత్తులు, సాంకేతికతను విదేశాలు వినియోగిస్తున్నాయని సీఎం అన్నారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని .. భారతీయులు, తెలుగువాళ్లు నెంబర్%-%1గా ఎదగాలని సీఎం ఆకాంక్షించారు.

## దుర్గమ్మ ఆశీస్సులతో అభివృద్ధి దిశగా ఏపీ వెళ్తోంది

విజయవాడ దుర్గమ్మ దర్శనం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి

జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ తో కలిసి అమ్మవారి దర్శనం



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 27:** ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా విజయవాడ దుర్గమ్మ అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, సన్నిహితులతో కలిసి శనివారం తెల్లవారుజామున శ్రీ లలిత త్రిపురసుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ఎదుట ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానన్నారు.

## శక్తి యాప్ పట్ల మహిళలు అవగాహన కలిగి ఉండాలి

- ఎస్ఐ కొండారెడ్డి



**.పోరుమామిళ్ల, సెప్టెంబర్ 27 ( అంకుశం పత్రిక) :** శక్తి యాప్ పై మహిళలు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పట్టణంలోని స్త్రీ శక్తి భవన్ నందు శనివారం ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మహిళల భద్రత, సూపర్ జీఎస్టీ, మాదకద్రవ్యాల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు పోరుమామిళ్ల ఎస్ఐ కొండారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మహిళా భద్రత గురించి, మత్తు పదార్థాల బారి నుండి కాపాడుకోవడం ఎలా అనే అంశాల గురించి వివరించారు. తల్లిదండ్రులు పిల్లల అలవాట్లను, ప్రవర్తనను జాగ్రత్తగా గమనిస్తూ వుండాలని అన్నారు. మహిళలకు ఎవరికైనా ఏదైనా ఆపద వచ్చినప్పుడు శక్తి యాప్ ను ఎలా వినియోగించుకోవాలి అనే విషయం గురించి తెలియచేశారు. శక్తి యాప్ నందు మొత్తం రాష్ట్రంలో ఉన్న అందరి పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంటాయని, ఎక్కడ నుండి ఎక్కడికి ట్రావెల్ చేస్తున్న కూడా శక్తి యాప్ నందు మనం ట్రాక్ చేసుకున్నట్లయితే మనం చివరిగా ఎక్కడ ఆగామన్న విషయం కూడా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం వెళుతుంది అని అన్నారు. ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి మాట్లాడుతూ... వస్తువులు, సేవల పన్ను (జి ఎస్ టీ) వాటిపైన ఏఏ వస్తువుల పైన రేట్లు తగ్గింపు అనే అంశాల గురించి వివరంగా తెలియజేసి అవగాహనకలిగిఉండాలని అన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద నుంచి వై జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీలు, ఎమ్ ఎస్ ఓబిలు, బి ఓ ఏ లు, గ్రామ సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## చట్టం ప్రకారమే బీసీ రిజర్వేషన్లపై ముందుకెళ్లాలి

చట్టం ప్రకారమే బీసీ రిజర్వేషన్లపై ముందుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. బీసీ రిజర్వేషన్ల జీవోపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు శనివారం విచారించింది. రిజర్వేషన్ల జీవోను కొట్టివేయాలని మాధవరెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై జస్టిస్ అభినందన్, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ పిటిషన్ వేసిన మాధవరెడ్డి.. బీసీ రిజర్వేషన్లను 27శాతం నుంచి 42శాతానికి పెంచారని ఆరోపించారు. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 60శాతం దాటిందని.. రాజ్యాంగంలో 50శాతం రిజర్వేషన్లు దాటకూడదనే నిబంధన ఉందని పిటిషనర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల జీవోను గెజిట్ చేశారా? అని కోర్టు ప్రశ్నించింది. హైకోర్టు ప్రశ్నకు స్పష్టమైన సమాధానాన్ని పిటిషనర్ తరఫు న్యాయవాది ఇవ్వలేదు. దాంతో గెజిట్ చేయకముందే హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని కోర్టు ప్రశ్నించింది. బీసీల

# జీఎస్టీ తగ్గింపు వలన ప్రజలకు చేకూరుతున్న లబ్ధిపైవిస్తృతంగా ప్రచారం చేయండి

## - : టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అంకుశం న్యూస్ అనంతపురము, సెప్టెంబర్ 27 :** సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ భాస్కర్ వల్లి, జడ్పీ సీఈవో శివశంకర్, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలీం బాషా, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, ఇతర అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

- ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అమలు చేస్తున్న జిఎస్టీ 2.0 సంస్కరణలు ప్రజలకు ఎంత మేర లాభం చేకూరుస్తున్నాయో తెలియజేయడం కోసం సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 19 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి అవగాహన కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సదరు జీఎస్టీ క్యాంపెయిన్ కు జిల్లా నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్ ఉంటారన్నారు. మండల, మున్సిపల్ స్థాయిలో ఇతర శాఖల అధికారులతో కమర్షియల్ టాక్స్ అధికారులు సమన్వయం చేసుకొని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జీఎస్టీపై మున్సిపల్, ఎంపీడీవోలతో సమన్వయంతో రోజువారిగా ప్రత్యేక టీంలతో ప్రతి అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశిత షెడ్యూల్ మేరకు కార్యక్రమాలు చేపట్టాలని, ఈ విషయమై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని జెడ్పి సీఈఓని ఆదేశించారు. జీఎస్టీ అవగాహన కార్యక్రమాలపై జాయింట్ కలెక్టర్ రోజు వారిగా మానిటర్ చేయాలన్నారు. పంచాయతీ స్థాయిలో యాక్టివిటీలు బాగా చేయాలని డిపిఓని ఆదేశించారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో కూడా జీఎస్టీకి సంబంధించిన యాక్టివిటీలను గురించి తెలియజేయాలన్నారు. జెసితో జెడ్పి సీఈఓ, డిపిఓలు సమన్వయం చేసుకొని రోజువారీ యాక్టివిటీలను చేపట్టడంపై దృష్టి సారించాలన్నారు.

- మొదటి వారం సెప్టెంబరు 25 నుండి అక్టోబర్ 1 వరకు మెప్మా, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ స్థాయిలో ఆర్పీలు, ఏపిఎంలు, సిసిలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామ సభల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. రెండవ వారం అక్టోబర్ 2 నుండి 8 వరకు వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ట్రాక్టర్, ర్యాలీల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పరిశ్రమలు, చేనేత శాఖలు వర్క్‌షాప్‌లు నిర్వహించాలన్నారు. మూడవ వారం అక్టోబర్ 9 నుండి 15 వరకు మున్సిపల్, పంచాయతీ రాజ్, సాంఘిక సంక్షేమ శాఖల ద్వారా ప్రచారం చేయడంతో పాటు విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రుల పరిధిలో జిఎస్టీ 2.0 పై అవగాహన మేళాలను డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో జరగాలని కలెక్టర్ ఆదేశించారు. నాలుగవ వారం అక్టోబర్ 16 నుండి 19 వరకు టూరిజం, రవాణా, విద్యుత్ శాఖలు ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## రైతులంతా సంతోషంగా ఉండాలి

- విజయవాడ కనకదుర్గమ్మ ఆశీస్సులు రాష్ట్రం పై ఉండాలి
- దేవి నవరాత్రుల సందర్భంగా దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 27:** విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కోరుకున్నారు. ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల సందర్భంగా ఆరవ రోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. శనివారం తెల్లవారుజామున ఎమ్మెల్యే సునీత సన్నిహితులతో కలిసి ఆలయానికి వెళ్లగా అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకునే భాగ్యం కల్గిందన్నారు. 6వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వర్షాలు సకాలంలో కురిసి రైతులంతా పాడి పంటలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.

## కురుబల ఉన్నతే చంద్రబాబు లక్ష్యం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత





**అంకుశం ప్రతినిధి అమరావతి సెప్టెంబర్ 27:** కురుబలను రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థితిలో నిలపడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవంద్రప్ప, ఆ సామాజిక వర్గీయులు శనివారం కలిశారు. పలు సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కురుబలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థానాల్లో నిలిపేలా కురుబలను ప్రోత్సహిస్తున్నారన్నారు. గతేడాది జరిగిన ఎన్నికల్లో కురుబలకు అధిక ప్రాధాన్యమిచ్చారని, ఎంపీలుగా ఇద్దరిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించారని తెలిపారు. కేబినెట్ లో కూడా బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ బాధ్యతలు కురుబ సామాజిక వర్గానికి చెందిన తనకు అప్పగించారని తెలిపారు. ఈ పదవుల కేటాయింపే కురుబలపై సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. కురుబల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సవితను కురుబ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురబ సంక్షేమ సంఘ ప్రతినిధులు బెల్లెరెడ్డి ప్రసాద్, కార్యదర్శి మేజారి సదాశివ తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ.. ఓ ఉన్మాది





- బాలకృష్ణ పేరు డిజిటల్ బుక్ లో నమోదయింది
- జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 27 :** హిందూపురం శాసనసభ్యులు బాలకృష్ణ ఒక ఉన్మాది అని మతిస్థిమితం లేకుండా మాట్లాడారని ఇది ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని బాలకృష్ణ పై ఇప్పటికే డిజిటల్ బుక్ లో పేరు నమోదయిందని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వైయస్సార్సీపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అసెంబ్లీ వేదికగా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను ఖండించిన వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి లిఅనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో 'డిజిటల్ బుక్' ఆవిష్కరించాక మీడియాతో అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ...ఉన్మాదంతో పాటు అహం నెత్తికెక్కడంతోనే బాలకృష్ణ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంలో బాలకృష్ణ వంటి వాళ్లకు ప్రజలే బుద్ధి చెబుతారు. మూడు సార్లు ఎమ్మెల్యే, చంద్రబాబుకు వియ్యంకుడు, మంత్రి లోకేష్‌కు మామగా ఉన్న బాలకృష్ణ వ్యాఖ్యలు చేస్తే సభలో అందరూ చప్పట్లు కొట్టడం వారి పైత్యానికి పరాకాష్ట. అన్నారు. బాలకృష్ణ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి, మంత్రులు స్పందించలేదు. దేవాలయం వంటి అసెంబ్లీలో కనీసం ఖండించకపోవడం బాధాకరం. అని అనంత వెంకట్రాం రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు వైఎస్ జగన్ వ్యక్తిత్వం ఏంటో చిరంజీవి తన లేఖలో పేర్కొన్నారు.గతంలో సినీ పరిశ్రమపై చిన్నచూపు చూశారని వైఎస్ జగన్‌పై ఆరోపణలు చేశారు. కానీ ఈ రోజు అవన్నీ అపద్దాలని తేలిపోయింది. అని వెంకటరామిరెడ్డి అన్నారు. డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోదరుడు, మాజీ కేంద్రమంతి చిరంజీవి గతంలో ఏం జరిగిందో తన లేఖ ద్వారా తెలియజేశారు. ఇంతకంటే సాక్ష్యం కావాలా? బాలకృష్ణ వ్యాఖ్యలపై పవన్ కళ్యాణ్ స్పందించాల్సిన అవసరం ఉంది. పవన్ కళ్యాణ్ అధికారం కోసం దాసోహమై చంద్రబాబు వెంట వెళ్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, మేనిఫెస్టోను అమలు చేయాలన్న ఆలోచన పవన్ కళ్యాణ్‌తో పాటు చంద్రబాబుకు, బీజేపీకి లేదు. దీనిపై కూడా ప్రధాని స్పందించాల్సిన అవసరం ఉంది. భవిష్యత్‌లో మూడు పార్టీలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. అని అనంత వెంకట్రామిరెడ్డి హెచ్చరించారు

## జిల్లాలో జీఎస్టీ ఛాంపియన్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి:

- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్‌లి



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, సెప్టెంబరు 27:** జిల్లాలో జీఎస్టీ ఛాంపియన్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అధికారులకు సూచనలు జారీ చేసినట్లుశనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" అమలులో భాగంగా... ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి SGSS వెబ్‌సైట్ లింక్: https://aptis.apct.gov.in:808/home లో అందరు అధికారులూ వెంటనే లాగిన్ అవ్వాలన్నారు. జాయింట్ కలెక్టర్ ను జిల్లా జీఎస్టీ కోఆర్డినేటర్ గా రిజిస్టర్ చేయడం జరుగుతుంది. అనంతరం జేసి జిల్లా స్థాయి, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి జీఎస్టీ కోఆర్డినేటర్ల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని. పేర్కొన్నారు. మండల స్థాయి జీఎస్టీ కోఆర్డినేటర్లు తమ పరిధిలోని గ్రామ వార్డు సచివాలయ స్థాయి జీఎస్టీ కోఆర్డినేటర్లను నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాకే మొబైల్ యాప్ యాక్టివేషన్ జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి మొబైల్ యాప్ లింక్ ద్వారా ఈవెంట్స్ షెడ్యూలింగ్ మరియు డాక్యుమెంటేషన్ (ఫోటోలు, రిపోర్ట్స్ అప్‌లోడ్) చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయ స్థాయి వరకు రిజిస్ట్రేషన్ అత్యంత ప్రాధాన్యం కలిగి ఉందని, వెంటనే చర్యలు తీసుకుని త్వరగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మైనార్టీల్లో పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తాను

- మైనార్టీ సంక్షేమ అసెంబ్లీ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- నజీర్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న దగ్గుపాటి



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 27:** రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వర్గాల్లో మైనార్టీలు మొదటి వరుసలో ఉన్నారని.. మైనార్టీల్లో పేదరిక నిర్మూలన కోసం కృషి చేయాల్సిన ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అసెంబ్లీ సమావేశమందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన అసెంబ్లీ కమిటీలలోని సభ్యులతో శాసన సభ స్పీకర్, శాసన మండలి ఛైర్మన్ లు సమావేశం నిర్వహించారు. ఛైర్మన్ నజీర్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన మైనార్టీ సంక్షేమ కమిటీ సమావేశంలో సభ్యుని హెూదాలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అసెంబ్లీ స్పీకర్, మండలి ఛైర్మన్ సభ్యులకు పలు కీలక అంశాలపై సూచనలు, సలహాలు ఇస్తూ దిశానిర్దేశ్యం చేశారు. కమిటీల సభ్యులు మీ ప్రాంతంతో పాటు ప్రతి జిల్లాలోనూ పర్యటించాలని.. మైనార్టీ వర్గాల గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇవ్వాలన్నారు. వారి స్థితిగతులపై నివేదికలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మైనార్టీల జనాభ అధిక సంఖ్యలో ఉందన్నారు. ఇక్కడ చాలా మంది నిరుపేదలు ఉన్నారని..వారికి కనీసం నివాస స్థలం, ఇళ్లు లేవన్నారు. మరికొందరు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారికి చేయూతనందించాల్సిన అవసరం ఉందన్నారు. మైనార్టీలకు ప్రత్యేకంగా రుణాలు, ఆర్థికాభివృద్ధి తోడ్పాటునివ్వాలన్నారు. ఏం చేస్తే వారు అన్ని రంగాల్లో రాణిస్తారన్న అంశాల గురించి క్షేత్రస్థాయికి వెళ్లి తెలుసుకుంటామన్నారు. అన్ని అంశాలను గౌరవ శాసనసభ, శాసనమండలికి నివేదిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 27:** స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండపేట పట్టణం పార్థసారథి నగర్ లో గల చిన్న మసీదులో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన పిల్లలు పుడతారన్నారు. మహిళలకు పలు ఆరోగ్య సూచనలు చేశారు.అనంతరం ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ వి.భవాని ను శాలువా కప్పి సన్మానించారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు నీలం దుర్గ,మొండి భవాని,ఆర్థో పెడిక్ డాక్టర్ రాము,గైనకాలజిస్ట్ జోతిర్మయి, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది,ఎ.ఎన్.ఎమ్ లు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు,అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనపర్తి వర్తక సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు గోవిందరెడ్డి సంతాప సభ



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 27:** అనపర్తి వర్తక సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు గోవిందరెడ్డి సంతాప సభలో పాల్గొన్న అనపర్తి వర్తకులు సత్తి వెంకట రామారెడ్డి (గౌరవ అధ్యక్షులు)కొవ్వూరి వెంకటరామారెడ్డి (అధ్యక్షులు), నల్లమిల్లి వెంకటరెడ్డి(జమ్మి) (మాజీ అధ్యక్షులు), చింతా వీర రాఘవరెడ్డి,పడాల నాగిరెడ్డి, నల్లమిల్లి మణికంఠ రెడ్డి,కర్రి సత్యనారాయణరెడ్డి (సత్తిబాబు) చింతా వెంకట రామరెడ్డి,సత్తి సత్తిరెడ్డి,తాడి సూర్య నారాయణరెడ్డి, ద్వారంపూడి వెంకటరామారెడ్డి,మేడపాటి సత్యనారాయణ రెడ్డి(అన్నవరం) కుటుంబ సభ్యులు నల్లమిల్లి రాజశేఖర రెడ్డి,నల్లమిల్లి నాగిరెడ్డి,నల్లమిల్లి సుబ్బారెడ్డి.

## మొబైల్ రిపేరీతో స్వయం ఉపాధి




**రాప్తాడు, అంకుశం న్యూస్, సెప్టెంబర్ 27:** మొబైల్ రిపేర్ నేర్చుకోవడం వల్ల స్వయం ఉపాధితో కుటుంబాన్ని పోషించుకోవచ్చని ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్ మౌనిక అన్నారు. రాప్తాడు జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాజేశ్వరి ఆధ్వర్యంలో శనివారం మల్లికార్జున మొబైల్స్ యజమాని మల్లికార్జునరెడ్డి పదవ తరగతి విద్యార్థులకు సెల్ ఫోన్ రిపేరీపై అవగాహన కల్పించారు. నూతన టెక్నాలజీ ద్వారా సెల్ ఫోన్ల వినియోగం ప్రజల్లో బాగా పెరిగిందని సొంతంగా దుకాణం పెట్టుకుని ఆదాయం సమకూర్చుకోవచ్చన్నారు.

## గొల్లల మామిడాడలో సినీమా షూటింగ్ సందడి



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 27:** సితార ఎంటర్టైన్మెంట్ నిర్మాణంలో అనగనగా ఒక రాజు సినిమా గొల్లల మామిడాడ లో షూటింగ్ జరుగుతుంది జాతి రత్నాలు ప్రేమ్ తెలుగు హీరో పోలిశెట్టి నవీన్ హీరోగా మీనాక్షి చౌదరి హీరోయిన్గా నటిస్తున్నారు మారి చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. యూనిట్ మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంలో హాస్య భరితంగా ప్రేమ కథగా ఈ చిత్రం రూపొందుతుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పలు ప్రాంతాలలో చిత్రీకరణ జరుపుతున్నామని హీరో హీరోయిన్లు జబర్దస్త్ ఆర్టిస్టులు జూనియర్ ఆర్టిస్టులతో గొల్లల మామిడాడ చుట్టుపక్క గ్రామాలలో అత్యంత వేగంగా చిత్రీకరణ జరుగుతుందని గ్రామాలలో ప్రజల ఆదరణ మరువలేమని ప్రజలు సహాయ సహకారాలు అందిస్తున్నారని సంక్రాంతి రోజున జనవరి 14 2026 చిత్రం విడుదల ఉంటుందని యూనిట్ సభ్యులు తెలియచేశారు.

# మహిళలు, చిన్నారుల రక్షణే ప్రధాన ధ్యేయం

## – అసెంబ్లీ జాయింట్ కమిటీల సమావేశం సందర్భంగా ఎమ్మెల్యే పరిటా సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 27:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సహకారంతో మహిళాభ్యున్నతికి శక్తి వంచన లేకుండా పని చేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో శనివారం శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు అసెంబ్లీలో నియమించిన ఎనిమిది జాయింట్ కమిటీలలోని సభ్యుల తొలి సమావేశాన్ని నిర్వహించారు. మహిళ, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ సభ్యురాలి హోదాలో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. శాసనసభకు పనిభారం ఎక్కువగా ఉన్నందున కమిటీలు.. బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు ఇవాల్సిన అవసరం ఉందని ఉభయసభల స్పీకర్లు సభ్యులకు సూచించారు. కమిటీ సభ్యులు జిల్లాలలో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని చర్చించి పరిష్కార మార్గాలను సూచించాలని





చెప్పారు. అవసరమైతే ఇతర రాష్ట్రాలలో కూడా పర్యటనలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ చట్టసభలకు ఈ కమిటీలు ఎంతో కీలకంగా మారబోతున్నాయన్నారు. ముఖ్యంగా శాసనసభలో అన్ని అంశాలు చర్చించే అవకాశం ఉండదని.. క్షేత్ర స్థాయిలో మహిళలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు పడే ఇబ్బందులు చాలా ఉన్నాయన్నారు. మహిళాభ్యున్నతి ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం అందిస్తున్నారని.. అయితే ఇంకా క్షేత్ర స్థాయిలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం మరింత పకడ్బందీగా చట్టాలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తమ ప్రాంతంలో గమనిస్తున్న అన్ని అంశాలను మహిళా, శిశు కమిటీ చైర్మన్ ద్వారా సభాపతుల దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు...

# ఈ వీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 27: –** అనంతపురం ప్రధాన కేంద్రంలో పాత ఆర్ డి ఓ కార్యాలయం ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ శనివారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో తలుపులకు వేసిన సీల్లను పరిశీలించిన అనంతరం సీల్ ను తెరిపించి లోపలికి వెళ్లి ఈవీఎంలు ,వి. వి. ప్యాడ్ లు ఇతర ఎన్నికల సామాగ్రినిభద్రపరిచిన గదులను జిల్లా కలెక్టర్ పరిశీలించి తిరిగి గోడౌన్ల తలుపులకు సీల్ చేయించారు. అనంతరం గౌడౌన్ తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోడౌన్ల వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ గదులతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అనుమతి లేనిదే గౌడౌన్ లోపలికి ఎవరిని కూడా అనుమతించరాదని సంబంధిత అధికారులను, సెక్యూరిటీ



గార్డులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మరియు ప్రభుత్వం ఆదేశం మేరకు జిల్లా కేంద్రంలో ఉన్న ఈవీఎం గోడౌన్లను ప్రతి త్రైమాసానికి ఒకసారి తనిఖీల ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో నిరంతర విద్యుత్ సరఫరా, వర్షపు నీటి నిలువ తదితర అంశాలపై దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు అనంతపురం ఆర్ డి ఓ కేశవ నాయుడు, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ కనకరాజు, కలెక్టరేట్ సూపరిండెంట్ కోఆర్డినేషన్



యోగేశ్వరి దేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తేజ, రాజకీయ ప్రతినిధులు తెలుగుదేశం తరపున పవన్ కుమార్, బిజెపి ఈశ్వర ప్రసాద్, జనసేన కిరణ్ కుమార్, ఐ ఎన్ సి ఇమామ్ , సిపిఐ బాల రంగయ్యతదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారికి శ్రీవిల్లిపుత్తూరుమాలలు

**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 27:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవిమాలలు శనివారం తిరుమలకు చేరుకున్నాయి. ముందుగా తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద గల శ్రీ పెద్దజీయర్ మఠానికి మాలలను తీసుకొచ్చారు. అక్కడ తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడవీధుల గుండా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా గోదాదేవి మాలలను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లారు.రెండు కుటుంబాల వారీగా ఆండాళ్ మరియు శిఖామణి మాలలు :ఆండాళ్ మాల – మాల అని కూడా పిలువబడే రెండు శిఖామణి దండలు పెద్ద బుట్టలలో ఉంచి, తిరుపతికి 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న తమిళనాడులోని శ్రీవల్లిపుత్తూరుకు చెందిన రెండు కుటుంబాల పూల తయారీదారులు సమర్పిస్తున్నారు. భూదేవి అవతారం గోదాదేవి శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవికి అలంకరించిన



మాలలను గరుడసేవ రోజు స్వామివారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవిల్లిపుత్తూరులోని శ్రీరంగమన్నార్ స్వామివారి ఆలయానికి గోదాదేవి తండ్రి శ్రీపెరియాళ్వార్ పుష్పకైంకర్యం చేసేవారని, రంగనాథునిపై అనన్యభక్తి కలిగిన శ్రీ గోదాదేవి పూలమాలలను మొదట తాను ధరించి ఆ తరువాత స్వామివారికి పంపేవారని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన పెరియాళ్వార్ తన కుమార్తెను మందలించారని, ఆ



తరువాత గోదాదేవి ధరించకుండా పంపిన మాలలను శ్రీరంగనాథుడు తిరస్కరించారని పురాణ కథనం. గోదాదేవి శ్రీవారి దేవేరి అయిన భూదేవి అవతారమని భావిస్తారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు దేవాదాయశాఖ జాయింట్ మారియప్పన్, ఈవో చక్కరై అమ్మాళ్ శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, శ్రీవిల్లిపుత్తూరు ఆలయ స్థానాచార్యులు రమేష్ రంగరాజన్, తదితరులు పాల్గొన్నారు.

## 28,29,30 తేదీలలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటన.

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 27:** రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ఈనెల 28వ, 29వ, 30వ తేదీలలో ధర్మవరం, అనంతపురంలలో పర్యటించనున్నారని మంత్రి నియోజకవర్గ ఇంచార్జి హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 28 ఆదివారం రోజున ఉదయం 10:00 గంటలకు అనంతపురం శ్రీ చిరంజీవి రెడ్డి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన నమోవనం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 10:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1:00గంట వరకు అనంతపురం హోటల్ అలెగ్జాండర్ లో ఏర్పాటుచేసిన గుర్రం జాషువా



కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 2:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. సెప్టెంబర్ 29 సోమవారం కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో 100 ఇమేజ్ గైడెడ్ పీసీఐ లు, 500 యాంజియోప్లాస్టీ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా ఉదయం 10:00 గంటలకు అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన సంబరాల్లో పాల్గొంటారు.మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 7:00 వరకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో పలు శాఖాపరమైన అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో పాల్గొంటారు.సెప్టెంబర్ 30 మంగళవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో పలు శాఖాపరమైన అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో పాల్గొంటారు అని తెలిపారు. కావున మంత్రి పర్యటనను విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

## ఆర్.డి.టి. యఫ్.సి.ఆర్.ఏ. రెన్యువల్ కోసం "మరో పొలి కేక"

– మీడియాతో మాట్లాడిన యం.యం.డి.ఇమామ్

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 27:** అనంతపురం జిల్లా ప్రెస్ క్లబ్ నందు యం.ఆర్.పి.ఎస్. నాయకులు బి.సి.ఆర్ దాస్ గారి అధ్యక్షతన శనివారం జరిగిన ప్రింట్ అండ్




ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశంలో సేవ్ ఆర్.డి.టి. కు మద్దతుగా యఫ్.సి. ఆర్.ఏ. రెన్యువల్ చేయాలని డి.వి.యం.సి. సభ్యులు, ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు యం.యం.డి.ఇమామ్ గారు మాట్లాడుతూ గౌరవ జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఆదేశాలతో దసరా పండుగ నేపథ్యంలో ప్రస్తుతానికి వాయిదా వేస్తూ దసరా పండుగ తర్వాత ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మరో సారి పెద్ద ఎత్తున పొలికేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది అన్నారు. లక్షల మంది కుటుంబాలకు మానవతా దృక్పథంతో సేవలు అందిస్తూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిన ఆర్.డి.టి సంస్థకు 14 మంది ఎమ్మెల్యేలు, 2 యం.పి.లు మద్దతుగా నిలవాల్సిన సమయం ఇది. ఒకవేళ యఫ్.సి.ఆర్.ఏ. రెన్యువల్ కాకపోతే ప్రజా ప్రతినిధులు ప్రజా ఆగ్రహానికి గురి అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది అని తెలిపారు. అదేవిధంగా ఆర్.డి.టి. సంస్థ ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనార్టీలు అందరూ ఈ పొలికేక కార్యక్రమానికి కలసి రావాలని త్వరలో మరో ప్రెస్ మీట్ ద్వారా పూర్తి వివరాలతో ముందుకు వస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో డి.వి.యం.సి. సభ్యులు బి.సి.ఆర్ దాస్, యం.ఆర్.పి.ఎస్. నాయకులు శేఖర్, శాంతకుమారి, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్లమాంబ ఆలయం లో దసరా మహోత్సవాలు


**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 27:** ధర్మవరం పుట్లమాంబ ఆలయం లో శుక్రవారం మహాలక్ష్మి అలంకరణ అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయం కమిటీ ప్రెసిడెంట్ గిర్రాజు,నాగేష్, గిర్రాజు ప్రసాద్ కోటం రవి, పల్లెం కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంకా పొట్టా మునేష్,



గిర్రాజు భోజి, మహిళలు శ్రీ మతి గిర్రాజు మాధవి లత,గిర్రాజు మహాలక్ష్మి కోటం ఆనంద్,కోటం సుశీల ,కోటం దీపశ్రీ,, కొత్త పాళ్యం షర్మిల,పొట్టా రేష్మి, గిర్రాజు భారతి,తదితరులు ప్రత్యేక కుంకుమార్చన పూజలు చేశారు. ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. అక్టోబర్ 2 వ తేదీ వరకూ జరుగుతాయి.

## నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయం లో దసరా ఉత్సవాలు!

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 27:** చేనేత ఆరాధ్య దైవం నందవరం చౌడేశ్వరి దేవి నవరాత్రి మహోత్సవాలు రంగ రంగ వైభవంగా జరుగుతున్నట్లు ధర్మవరం ప్రముఖ చేనేత నాయకులు దాశెట్టి నాగరాజు, తెలిపారు. నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి కి దసరా దేవీ నవరాత్రులు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, ప్రసాదం పంపిణీ ప్రతి నిత్యం జరుగుతోందని అన్నారు. చేనేతల ఆరాధ్య దైవం నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి అన్నారు.ఈ దసరా మహోత్సవాలు అక్టోబర్ నెల 2 వతేది వరకూ జరుగుతాయన్నారు.



## నూతన జీఎస్టీపై ప్రజలకు అవగాహన -ఎంపీడీఓ బి.విజయలక్ష్మి

**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 27:** కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నూతన జీఎస్టీ పాలసీపై మండలంలోని షాపులో యజమానులకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఎంపీడీఓ



బి.విజయలక్ష్మి అన్నారు. ప్రసన్నాయపల్లి పంచాయతీలో డిప్యూటీ ఎంపీడీఓ సాకే ప్రేమ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు మమత, మాధవిలత ఇతర సచివాలయ సిబ్బంది శనివారం గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ కొత్త జీఎస్టీ రేట్లు సెప్టెంబర్ 22వ తేదీ నుంచే అమలులోకి వచ్చాయని, కొత్త రేట్లను అమలు చేసిన క్రమంలో ఆహార పదార్థాల నుంచి రోజువారీ వస్తువుల వరకు ధరలు భారీగా దిగివచ్చాయని, మరికొన్ని వస్తువులపై జీఎస్టీని తొలగించారన్నారు. ఏ వస్తువులపై జీఎస్టీ తొలగించారనేది కచ్చితంగా తెలుసుకోవాలని, లేదంటే నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఏదైనా దుకాణం, షాప్‌లో వస్తువు కొనుగోలు చేసినప్పుడు దుకాణదారుడు పాత రేట్లతోనే విక్రయించవచ్చని, ఏది కొన్నా జీఎస్టీ రేటు ఎంత అనేది చెక్ చేయడం వల్ల అప్పుడు అదనపు భారం నుంచి తప్పించుకోవచ్చన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా

**రాప్తాడు, అంకుశం న్యూస్ సెప్టెంబర్ 27:** ఖరీఫ్ సీజనులో రైతులు సాగు చేసిన పంటలకు వినియోగించే యూరియా సరఫరా చేస్తున్నామని మండల కన్వీనర్ పంపు కొండప్ప, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ గంగలకుంట కిష్ట, ఏఓ కృష్ణచైతన్య అన్నారు. రాప్తాడు–2 రైతు సేవా కేంద్రం పరిధిలోని గ్రామాలకు 12.6 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేశారు. రైతులు



వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపాలు, టీడీపీ ఉపాధ్యక్షుడు జూటూరు రామకృష్ణ, ఏఈఓ సుజిత, వీఏఏ భారతి, వీహెచ్ఏలు గిరి, సోనీ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

– కేంద్ర ఎన్నికల సంఘం తన వ్యవహారశైలి మార్చుకోవాలి

–కాంగ్రెస్ లక్ష సంతకాల సేకరణ

– జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ జ్యోతి

**.పోరుమామిళ్ల, సెప్టెంబర్ 27(అంకుశం పత్రిక):** బిజెపితో కుమ్మక్కై ఓట్ల చోరీకి పాల్పడిన కేంద్ర ఎన్నికల సంఘం తన వ్యవహార శైలిని మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి హితవు పలికారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు



శనివారం పట్టణంలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విజయ జ్యోతి మాట్లాడుతూ... ఓట్ల చోరీకి సంబంధించి రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నలకు ఎన్నికల సంఘం దగ్గర సమాధానం లేదని అన్నారు. ఎన్నికల సంఘాన్ని ప్రశ్నిస్తుంటే బిజెపి ఉలిక్కిపడుతోందని, బిజెపికి దేశాన్ని పాలించే హక్కు లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంతకాల సేకరణ ద్వారా భారత ప్రజల మనోగతాన్ని కేంద్ర ఎన్నికల సంఘానికి తెలియచేస్తాం అన్నారు. ఓట్ల దొంగతనంతో ఏకంగా మూడుసార్లు గద్దెనెక్కిన బిజెపి భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. వెంటనే డిజిటల్ ఓటర్ల జాబితా తయారు చేసి భద్రపరచాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి సభ్యులు అన్వర్, నియోజకవర్గ నాయకులు పుల్లూరు భాష, కాశి నాయన మండల అధ్యక్షులు పుల్లూరు పెద్దకాజావలి తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయ సిబ్బందికి వస్త్ర బహుమానం

**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 27:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సేవలందిస్తున్న శ్రీవారి ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు, ఇతర సిబ్బంది, పోటు సిబ్బంది, వాహనం బేరర్లు, మేళం సిబ్బంది, కల్యాణకట్ట క్షురకులకు శనివారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు



వస్త్ర బహుమానం అందజేశారు. తిరుమల వైభవోత్సవ మండపంలో టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు చేతులమీదుగా వస్త్రాలను అందించారు.ఈ సందర్భంగా శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాల సిబ్బందికి వస్త్ర బహుమానం అందిస్తున్నట్టు చెప్పారు. స్వామివారి కృపతో సిబ్బందికి వస్త్ర బహుమానం అందించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ రామకృష్ణ, పోటు పేష్కార్ మునిరత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.